www.apteachers.in

# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# సంగ్రహణాత్మక మదింపు / సమ్మేటివ్ అసెస్‌మెంట్ - I
# నమూనా ప్రశ్నాపత్రం - 2013 - 14
# పరిసరాల విజ్ఞానం

విద్యార్థి పేరు : ....................... తరగతి : 5వ

క్రమ సంఖ్య : ....................... మార్కులు : 50

| సామర్థ్యం | వి.ప్ర- I | వి.ప్ర-II | వి.ప్ర-III | వి.ప్ర-IV | వి.ప్ర- V | వి.ప్ర-VI | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| మార్కులు | | | | | | | |
| గ్రేడు | | | | | | | |

---

## I. విషయావగాహన (20 మార్కులు)

1. ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానం రాయండి. 5 మార్కులు

   అ) రైతుమిత్రులైన జంతువులేవి? అవి రైతులకు ఏ విధంగా సహాయం చేస్తాయి?

   ఆ) జ్ఞానేంద్రియాలు ఏవి? వాటిని జ్ఞానేంద్రియాలని ఎందుకు అంటారు?

2. కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (5 మార్కులు)

   అ) మన శరీరంలోఉన్న వివిధ వ్యవస్థలేవి? ఆయా వ్యవస్థలోని ప్రధాన అవయవం ఏది? 3

   ఆ) రసాయన మందులు వాడటం వల్ల కలిగే నష్టాలేవి? 2 మార్కులు

3. కింది ప్రశ్నలు అన్నింటికి సమాధానాలు రాయండి. (5x1=5 మార్కులు)

   అ). రెండు గిరిజన తెగల పేర్లు రాయండి.

   ఆ) ''కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్'' వల్ల లాభాలేవి?

   ఇ) జంక్‌ఫుడ్ తినరాదు. ఎందుకు?

   ఈ) ఆచూకి లేకుండా పోయిన పక్షి ఏది?

   ఉ) ఇ.ఎన్.టి. వైద్య నిపుణులు ఏ అవయవాలకు సంబంధించిన సమస్యలకు వైద్యం చేస్తారు?



www.apteachers.in

www.apteachers.in

4. కింది ఖాళీలను పూరించండి. (5x½=2½) మార్కులు

1 నాగోబా .................................. యొక్క ముఖ్యమైన జాతర

2 శరీరానికి శక్తినిచ్చే ఆహారపదార్థాలు ......................................

3 అడవుల విస్తీర్ణం తగ్గడం వల్ల ఏర్పడే సమస్య .......................

4 పండ్లను తినే ముందు .................................................. తినాలి

5 ప్రపంచంలోనే మేలు జాతిగా పేరొందిన మన రాష్ట్ర గిత్త ................

5. జతపరచండి (5x½=2½) మార్కులు

| వైద్యనిపుణులు | | శరీర అవయవం |
|---|---|---|
| 1. ఆప్తల్మాజిస్టు | ( ) | అ) గుండె |
| 2. డెర్మటాలజిస్టు | ( ) | ఆ) మూత్రపిండం |
| 3. కార్డియాలజిస్టు | ( ) | ఇ) ఊపిరితిత్తులు |
| 4. యూరాలజిస్టు | ( ) | ఈ) కన్ను |
| 5. పల్మోనాలజిస్టు | ( ) | ఉ) చర్మం |

## II. ప్రశ్నించడం - పరికల్పనలు చేయడం (5 మార్కులు)

1. కింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానం రాయండి.

అ) మీ స్నేహితుడి గ్రామానికి వెళ్లినపుడు పంట పొలాల దగ్గర చూసిన కొత్త పంటను గురించి తెలుసుకొనుటకు రైతులను మీరు ఏ ఏ ప్రశ్నలు అడుగుతారు?

ఆ) జంతువులు లేని ప్రపంచంలో మానవుడికి ఏ ఏ సమస్యలు ఉంటాయి?

## III. ప్రయోగాలు - క్షేత్ర పరిశీలనలు (5 మార్కులు)

1. కింది వాటిలో ఏదైనా ఒక ప్రశ్నకు జవాబు రాయండి.

అ) మొక్కలు పెరగడానికి అవసరమైన వాటి గురించి తెలుసుకొనుటకు నిర్వహించిన ప్రయోగంలో మీరు గమనించిన అంశాలేవి?



www.apteachers.in

www.apteachers.in

ఆ) పండ్లను నీటిలో కడిగి చూసిన ప్రయోగాన్ని మీరెలా నిర్వహించారు? ఫలితాల గురించి రాయండి.

## IV. బొమ్మలు గీయడం, పట నైపుణ్యాలు (5 మార్కులు)

1. కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి.

అ) శ్వాసవ్యవస్థ బొమ్మగీసి భాగాలు గుర్తించండి. (3 మార్కులు)

ఆ) ఆంధ్రప్రదేశ్ పటాన్ని పరిశీలించి క్రింది వాటికి సమాధానాలు రాయండి. (2 మార్కులు)




1. వరి పండించే జిల్లాలు ........................................................
2. మిర్చి పండించే జిల్లాలు ....................................................
3. పత్తి పండించే జిల్లాలు .......................................................
4. అత్యధిక పంటలు పండించే జిల్లా .......................................

## VI. సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టు పనులు (10 మార్కులు)

1. కింద ఇచ్చిన సమాచారాన్ని చదవండి. సమాచారం ఆధారంగా పట్టికలో వివరాలు నమోదు చేయండి. (5 మార్కులు)



www.apteachers.in

www.apteachers.in

అ) మన ఆహారంలో అన్ని రకాల ఆహార పదార్థాలు ఉండేలా చూసుకోవాలి. బియ్యం, జొన్నలు, గోధుమలలో పిండి పదార్థాలు, మినుములు, కందులు, బఠానీలలో మాంసకృత్తులు, వేరుశనగ, పొద్దుతిరుగుడు, వెన్నలో క్రొవ్వులు అధికంగా ఉంటాయి. వీటితో పాటు విటమిన్‌లు, ఖనిజ లవణాలు కూడా తక్కువ పరిమాణంలో ఉంటాయి. మొలకెత్తుతున్న గింజలు, ఇడ్లి దోశలలో విటమిన్లు ఉంటాయి. పండ్లు, కూరగాయల్లో ఖనిజ లవణాలు ఉంటాయి.

| ఆహార పదార్థాలలోని అంశాలు | లభించే ఆహార పదార్థాల పేర్లు |
|---|---|
| | |

ఆ). కింది పట్టికలోని అంశాలను పరిశీలించండి. (5 మార్కులు)

| క్ర.సం | గిరిజన తెగ | దేవుళ్లు | నివాసించే జిల్లాలు | ప్రత్యేకత |
|---|---|---|---|---|
| 1 | గోండులు | అకిపెన్ | ఆదిలాబాద్ | గుస్సాడి నృత్యం |
| 2 | చెంచులు | లింగయ్య స్వామి, చెంచులక్ష్మి | పాలమూరు, కర్నూల్, గుంటూరు, ప్రకాశం | కుందేళ్లు, పిచ్చుకలను వేటాడకపోవడం |
| 3 | బోండాలు | - | విశాఖపట్టణం | డబ్బులు లేని జీవితం |

కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. ఆంధ్రప్రదేశ్‌లోని ఎక్కువ జిల్లాల్లో విస్తరించిన గిరిజన జాతి ఏది?
2. చెంచుల ప్రత్యేకత ఏమిటి?
3. డబ్బులు లేకుండానే జీవితం గడిపే గిరిజన జాతి ఏది?
4. అకిపెన్ ఎవరి దేవుడు?
5. గోండుల నృత్యం పేరేమిటి?

## VI. ప్రశంస - విలువలు (5 మార్కులు)

అ) రైతులు శ్రమించి పండించడం వల్ల మనకు ఆహారం లభిస్తుంది. పంటలు పండించడంలో వారు పడే శ్రమ ఏమిటి? ఆ శ్రమను మనం ఎందుకు మెచ్చుకోవాలి? 3 మార్కులు

ఆ) ప్రతి ఒక్కరు పౌష్టికాహారం తీసుకోవాలని రెండు నినాదాలు రాయండి. 2 మార్కులు

***



www.apteachers.in